# ఆదిలాబాద్ వార్త



ఆదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

గురువారం 17 ఆగష్టు 2023 — 8 పేజీలు


## కుష్టువ్యాధి నిర్మూలనకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్

**కుమ్రం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త :** కుష్టువ్యాధి నిర్మూలనకు ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో కుష్టు వ్యాధి నిర్మూలనకు సంబంధించిన కరపత్రాలను జిల్లా వైద్య ఆరోగ్య....

2లో...



2లో...

# మొబైల్స్ నుంచి పిల్లల్ని రక్షించండి

తల్లి తండ్రులకు విద్యాసంస్థల హెచ్చరిక

పెద్దలు కూడా అలవాట్లు మానాలంటున్న నిపుణులు

స్వీయ నియంత్రణ లేకుంటే ముప్పు తప్పదట

**మంచిర్యాల-ప్రభాతవార్త**

కుటుంబాల్లోని సభ్యులందరూ..,హోటళ్ళు రెస్టారెంట్లలో మనకు కనిపించేవారూ..,రోడ్డుమీది పాదాచారులూ..,చివరికి ఆటోల్లో ప్రయాణించే దినసరి కూలీలూ..,ఇలా ప్రతీ ఒక్కరూ ఒంటరిగా ఉన్నా లేదా సమూహంలోనైనా..,మొబైల్ ఫోన్‌కి అంకితమైపోవడం నిత్యకృత్యం. అవసరార్థమో..,అనవసర కార్యమో, ఏదైనాగానీ సమాజాన్ని ఈ జాడ్యం పీడిస్తున్నది. ఇది సరికాదని తెలిసినా, పద్ధతి మార్చుకుని ఈరోజునుంచీ దీన్ని వదిలేద్దామని మనసులోనే ప్రతిజ్ఞలు చేసుకున్నా, ఎవరివల్లా కావడంలేదనేది కూడా అందరిదీ స్వీయానుభవమే. ఇంక ఈ భూతాన్నుంచి బయటపడలేమనే ఆందోళన కూడా కలుగుతున్నది. ఎవరో కొందరు మాత్రం సెల్‌ఫోన్‌లకు బానిసలు కాకుండా హాయిగా జీవిస్తున్నవారూ లేకపోలేదు..,కాకపోతే చాలా తక్కువమంది ఉంటారు.

నానాటికీ ఈ సమస్య తీవ్రతరమవుతున్నది. భారత దేశ జనాభాలో 1.10 బిలియన్ మొబైల్ వినియోగదారులున్నారని, ఇది 77శాతానికి పైగా నమోదయిందంటూ, ప్రభుత్వం చెబుతున్న గణాంకాలను చూస్తే, ఇది సాంకేతిక విప్ల వమా లేక సమ స్యల....



వివరాలు 2 లో..

# గొల్లకురుమల అభివృద్ధి..... సంక్షేమానికి కృషి

- జిల్లాలో 9 బీరప్ప ఆలయాల అభివృద్ధికి నిధులు



మంత్రి ఇంద్ర కరణ్‌రెడ్డి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక అన్ని కుల వృత్తులకు ప్రాధాన్యతనిస్తూ ఆర్థిక సహాయం అందజేస్తున్నాయని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. కొండాపూర్ బీఆర్ఎస్ కార్యాలయంలో కురుమ సంఘం సభ్యులు, నాయకులతో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సమావేశమయ్యారకు. ఈ సందర్భంగా గొల్లకురుమల సంక్షేమం కోసం చేస్తున్న పనులను మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి వివరించారు. గొల్లకురుమలను జీవనోపాధి కోసం గొర్రెల పంపిణీ కార్యక్రమం చేపట్టామన్నారు. అర్హులైన వారందరికీ రెండవ విడతలో గొర్రెలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇతర రాష్ట్రాలకు మాంసం ఎగుమతి చేసే విధంగా ఎదగాలని సూచించారు.

# నూతన ఓటరు నమోదు కొరకు కార్యచరణ రూపొందించుకోవాలి

-నిష్పక్షపాతంగా వంద శాతం స్పష్టమైన ఓటర్ జాబితా తయారు చేయాలి



2లో...

సంయుక్త ముఖ్య ఎన్నికల అధికారి సర్వరాజ్ అహ్మద్

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా నూతన ఓటరు నమోదు కొరకు పూర్తి స్థాయిలో కార్యచరణ రూపొందించుకొని పకడ్బందీగా అమలు చేసే విధంగా జిల్లా ఎన్నికల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సంయుక్త ముఖ్య ఎన్నికల అధికారి సర్వరాజ్ అహ్మద్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితాలో మార్పులు, సవరణలు, తొలగింపుల ప్రక్రియ పకడ్బంధీగా నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికల సంవత్సరం అయినందున ఎన్కిల నిర్వహణ కొరకు పూర్తి స్థాయి ఏర్పాట్లతో సిద్దంగా ఉండాలని తెలిపారు.




# మహేశ్వర్‌రెడ్డి హౌజ్ అరెస్ట్‌తో ఇంటివద్దే ఆమరణ నిరాహారదీక్ష

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

నిర్మల్ పట్టణంలో అమలుచేయబోతున్న మోస పూరిత మాస్టర్‌ప్లాన్‌కు వ్యతిరేకంగా బుధవారం రోజున బీజేపీ ఆద్వర్యంలో తలపెట్టిన నేషనల్ హైవే దిగ్బంధం (రాస్తారోకో) కార్యక్ర మాన్ని అడ్డుకుని బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డిని ఇంటివద్దే పోలీసులు హౌజ్ అరెస్ట్ చేశారు. దీనిని నిరసిస్తూ మహే శ్వర్‌రెడ్డి తన ఇంటి వద్ద ఆమరణ నిరాహారదీక్ష చేపట్టి మాట్లాడారు. రైతుల నోట్లో మట్టికొట్టేందుకే ఈ మాస్టర్ ప్లాన్ పేరుతో మార్కెట్లో ఏర్పాటు చేస్తూ రైతులు రోడ్డుపైకి వచ్చే పరిస్థితులు ఏర్పడుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాసమస్యలపై తాను పోరాడితే పోలీసులతో నిర్బంధించడం మంత్రికి తగదని, రాబోయే



ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. ప్రజలకు, రైతులకు ఉపయోగపడే పనులు మాత్రమే చేయాలని, కానీ మంత్రి మాత్రం ప్రజలకు ఉపయోగపడే పనులు చేయకుండా తన స్వార్థం కోసం కోట్లాది రూపాయల కుంభకోణానికి పాల్పడుతూ దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాళాలు, కందకాలను కబ్జాచేస్తూ అధికార పార్టీ నాయకులు, ప్రతిపక్ష పార్టీ నాయకులు నిర్బం ధించడం ఎంతవరకు సమం జసమని ఆయన ప్రశ్నించారు. దొంగలను పట్టుకోవాల్సిన పోలీసులు ప్రజల కోసం పోరాడుతున్న నాయకులను హౌజ్ అరెస్ట్ చేయడం ఏంటని పోలీసులను కూడా ప్రశ్నిం చారు. వాస్తవాలు ఎక్కడ బయట పడతాయనే భయంతోనే పోలీసులతో హౌజ్ అరెస్ట్ చేస్తూ వాస్తవాలను దాచిపెట్టే ప్రయత్నం చేస్తున్న మంత్రికి రాబోయే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

నిర్మల్ వార్త

## ఎస్సై ఉద్యోగం సాధించిన సుహాసినికి సన్మానం

ముధోల్, ప్రభాతవార్త : తదల



ముధోల్ మండలంలోని రువ్వి గ్రామానికి చెందిన సుహాసిని ఇటీవల ప్రకటించిన ఎస్సై ఫలితాల్లో ఎంపి కయ్యారు. బుధ వారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పవార్ రామారావు పటేల్, స్థానిక ముధోల్ మండల బీజేపీ నాయకులతో కలిసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై సుహాసిని మాట్లాడుతూ అనసూయ పవార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత శిక్షణ కేంద్రం ఎస్ఎస్ స్టడీ సర్కిల్‌లో శిక్షణ తీసుకోవడం జరిగిందని అన్నారు. ఎంతోమంది పేద విద్యార్థులకు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇవ్వడం సంతోషకరమని అన్నారు. ఉచిత శిక్షణ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం రామారావు పటేల్ మాట్లాడారు. నిరుపేద కుటుంబంలో జన్మించి తల్లితండ్రులు వ్యవసాయ కూలీ పనులు చేస్తూ కూతురిని చదివించడం గొప్ప విషయమని అన్నారు. పేదరికాన్ని జయించి ఎస్సై ఉద్యోగం సాధించి యువతకు ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి లక్ష్మీనారాయణ, నాయకులు బాబు, కిష్టారెడ్డి, మోహన్‌రెడ్డి, తాటివార్ రమేష్, పోతన్న, రఘు పటేల్ తదితరులు ఉన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు భూమిపూజ

కుంటాల, ప్రభాతవార్త :



కుంటాల మండలంలోని కల్లూర్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు భూమిపూజచేసిన నిర్మల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి కల్లూర్ గ్రామంలో సుమారు 20 లక్షల రూపాయలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు భూమిపూజ చేయడం జరిగింది. ముఖ్యమంత్రి వైద్యాఆరోగ్య సేవలను మెరుగుపర్చడానికి బస్తీ దవాఖానాలు పల్లె దవాఖానాలు ఏర్పాటుచేసి పేద ప్రజలకు వైద్యం అందించడం జరుగుతుంది. సీఎం కేసీఆర్ రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖమాత్యులు తన్నీరు హరీష్‌రావు, అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి ఎమ్మెల్యే, గ్రామస్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ తూర్పాటి వెంకటేష్, నిర్మల్ జిల్లా సోషల్ మీడియా వర్కింగ్ ప్రసిడెంట్ దశరథ్ స్థానిక సర్పంచ్ పద్మభాయ్ లక్ష్మణ్ పటేల్, మండల బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు దత్తు, గ్రామ అధ్యక్షులు సునీల్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ మాజీ ఎంపిపి నర్సింగ్ రావు, మాజీ సర్పంచ్‌లు రమణగౌడ్, చిన్నారెడ్డి, బీఆర్ఎస్ కన్వీనర్ పాపెన్ రాజేశ్వర్, డాక్టర్ భోజన్న, రమణగౌడ్, ఖాదిర్, సుదం రెడ్డి, రజినికాంత్, మల్లేష్‌గౌడ్, పురుషోత్తం, ఇంద్రారెడ్డి, సంతోష్ భరత్, భూషణ్, మురళీ, మోతిలాల్, గజ్జారాం, సాయికిరణ్, మండల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుభాష్‌రెడ్డి, సాయి గణేష్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిక

సారంగాపూర్, ప్రభాతవార్త :



సారంగాపూర్ మండలం, వంజర్ గ్రామానికి చెందిన పలువురు బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఈ రోజు నిర్మల్ డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. శ్రీహరిరావు పార్టీ కండువాకప్పి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారకు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ మండలం జడ్పీటిసి సభ్యులు పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రసిడెంట్ దశరథ్ రాజేశ్వర్, బల్లోజి నర్సయ్య, షేక్ సలీం, దమ్మ రవి, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ నేత మహేశ్వర్‌రెడ్డి అరెస్ట్ నిరసిస్తూ చించోలిలో బీజేపీ నాయకుల రాస్తారోకో

సారంగాపూర్, ప్రభాతవార్త :



నిర్మల్ మాస్టర్ ప్లాన్‌ను రద్దుచేయాలని నేడు బీజేపీ ఆధ్వర్యంలో తలపెట్టిన నేషనల్ హైవే దిగ్బంధం రాస్తారోకో కార్యక్రమాన్ని భగ్నం చేసిన పోలీసులు బీజేపీ నేత మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి హౌజ్ అరెస్ట్ చేశారు. అనంతరం మహేశ్వర్‌రెడ్డి తన ఇంటి వద్ద ఆమరణ నిరాహార దీక్షకు బైఠాయించడంతో నియోజకవర్గ వ్యాప్తంగా ఉవ్వెత్తున నిరసన కార్యక్రమాలు ఉధృతమవుతున్నాయి. ఈసందర్భంగా సారంగాపూర్ మండలం చించోలి(బి) గ్రామంలో రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కరిపె విలాస్, మండల ఇంచార్జి నూతుల భూపతిరెడ్డి, మాజీ ఎంపిపి చెన్న రాజేశ్వర్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు కమ్మరి వెంకటేష్, సీనియర్ నాయకులు ఆడెపు మహేంధర్, చిలుక శ్రీనివాస్, మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తెప్ప సహాయంతో యూరియా తీసుకెళ్తున్న రైతులు

లోకేశ్వరం, ప్రభాతవార్త :

లోకేశ్వరం మండలంలోనఇ పంచగుడి ధర్మోరా గ్రామంలో రైతులు తెప్ప సహాయంతో యూరియాను దాదాపు నాలుగు కిలోమీటర్ల మేర వాగు అవతలికి తరలించారు. వాగు ఒడ్డుకు యూరియాను తెప్పలతో తాడు సహాయంతో తరలించడంలో రైతులు తీవ్రంగా తిప్పలు పడాల్సి వచ్చింది. అక్కడికి పత్తికి యూరియాను అందించడం జరుగుతుందని రైతులు తెలిపారు.

## పనులు పూర్తయ్యేలా సహకరించండి

కడెం, ప్రభాతవార్త :



హైదరాబాద్ పట్టణంలో బుధవారం రోజున పంచాయతీరాజ్ శాఖ ఈఎన్‌సిని ఖానాపూర్ ఎమ్మెల్యే ఆజ్మీర రేఖాశ్యామ్ నాయక్ మర్యాద పూర్వకంగా కలిసి నియోజకవర్గంలోని గంగాపూర్, పసుపుల, రాంపూర్ గ్రామాల వంతెన నిర్మాణ పనులకు టెండర్లు పిలవాలని వారిని కోరారు. సాను కూలంగా స్పందించిన ఈఎన్‌సి త్వరలోనే టెండర్లను పిలిచి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు.

## ఓటు హక్కును ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

కడెం, ప్రభాతవార్త :



వచ్చే ఎన్నికలలో ఓటర్లు తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని కొండుకూర్ సర్పంఛ్ వేణుగోపాల్ అన్నారు. బుధవారం నిర్మల్ జిల్లా కడెం మండలంలోని కొండుకూర్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ ఓటర్లకు ప్రజలకు ఈవీఎం, మిషన్‌లతో ఓట్లు వేయడం పట్ల ప్రజలకు వివరించి అవగాహన కల్పించారు. ఈవీఎం మిషన్ల పట్ల తప్పక అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ముఖ్యమైందని రానున్న ఎన్నికల్లో తమ విలువైన ఓటును తప్పక వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు నాయకులు, పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రశంసాపత్రం అందుకున్న ఆరోగ్యమిత్రకు సన్మానం

ముధోల్, ప్రభాతవార్త :



స్వాతంత్ర దినోత్సవంను పురస్కరించుకుని రాష్ట్రమంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి చేతుల మీదుగా ముధోల్ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న గోపి కుమార్ నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్తమ ఆరోగ్యమిత్రగా ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం రోజు ప్రభుత్వ ఆసుపత్రి ఆరోగ్య సిబ్బంది శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు భీంబాయి, సునీత, స్టాఫ్ నర్స్ పార్వతి, ఫార్మాసిస్టు, ప్రత్యూష, ఆజ్మీరా గడ్డం సుభాష్, శ్రీనివాస్, రమేష్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ సాధనకు పాలకులపై విద్యార్థులు యుద్ధానికి సిద్ధం కావాలి

**-ఎమ్ఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ పిలుపు**

బెల్లంపల్లి, ప్రభాతవార్త



ఎస్సీ వర్గీకరణ సాధన కొరకు మాదిగ విద్యార్థులు కేంద్ర,రాష్ట్ర పాలకుల పై యుద్ధానికి సిద్ధం కావాలని మాదిగ విద్యార్థి ఫెడరేషన్(ఎంఎస్ఎఫ్) జాతీయ అధ్యక్షుడు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ విద్యార్థులకు పిలుపునిచ్చారు. బుధవారం బెల్లంపల్లి పట్టణంలో జరిగిన హాలో మాదిగ చలో విద్యార్థి హైదరాబాద్ అనే అంశంపై నియోజవర్గ స్థాయి మాదిగ విద్యార్థుల సమావేశానికి సోమశేఖర్ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎస్సీ వర్గీకరణ పై పాలకులు మాదిగలను ఓటు బ్యాంకు గావాడుకొని అధికారంలోకి వచ్చాక మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. ఎస్సీ వర్గీకరణ, బహుజనుల రాజ్యాధికారం కోసం పిడికిలి బిగించాలని ఆయన విద్యార్థులను కోరారు. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు చెన్నూరి సమ్మయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వర్గీకరణ సోమ శేఖర్ మాట్లాడారు. 29 ఏళ్లుగా వర్గీకరణ సాధన కొరకు మందకృష్ణ నాయకత్వంలో ఉద్యమం దేశ వ్యాప్తంగా జరుగుతుందన్నారు. ఐనప్పటికీ మాదిగల ఫలాలను మాలలు అనుభిస్తున్నారని ఆయన తెలిపారు. వర్గీకరణ జరకపోవడంతో విద్యా, ఉద్యోగ రంగాల్లో మాదిగ విదార్థులకు తీరని అన్యాయం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. వర్గీకరణ సాధన కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యఓఉలు మందకృష్ణ మాదిగ ఈ నెల చివరి వారంలో హైదరాబాద్‌లో జరగనున్న మాదిగల విశ్వరూప మహాసభకు మాదిగ విద్యార్థులు బెల్లంపల్లి నియోజ కవర్గం నుంచి వేలాదిగా తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రామ్ అశోక్ మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా కో కన్వీనర్ ఇడిగిరాల అరుణ్ మాదిగ, ఎంఎస్ఎఫ్ మంచిర్యాల జిల్లా కో-ఇంచార్జ్ జిల్లపల్లి సుగుణాకర్ మాదిగ జిల్లా నాయకుడు వేల్పుల రాజకుమార్ మాదిగ నాయకులు బొంకూరి రాంచందర్ మాదిగ, అయిల్ల రామకృష్ణ మాదిగ, రత్నం ఐలయ్య మాదిగ, చెన్నూరి విష్ణు మాదిగ, చెన్నూరి ప్రేమ్‌సాయి మాదిగ, జిల్లపల్లి కిరణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పోలీస్ స్టేషన్‌లో "సెక్షన్ ఇంచార్జీ విధులు కీలకం

**-నిర్వహించే విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి**

**-వర్టికల్ ఇంచార్జీ ఏసీపీ తులా శ్రీనివాస్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త





రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఆదేశాల ప్రకారం ఈ రోజు సెక్షన్ ఇంచార్జి వర్టికల్ గోదావరిఖని ఏసీపీ తులా శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్‌లో సెక్షన్ ఇంచార్జీ విధులు నిర్వర్తించే అధికారులు సిబ్బందితో జూమ్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ మీటింగ్‌లో పాల్గొన్న సిబ్బందితో ఏసీపీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఎవరికి అప్పగించిన విధుల పట్ట వారికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సెక్షన్ ఇంచార్జి విధులు నిర్వర్తించే అధికారులు క్రమశిక్షణ సమయపాలన వృత్తి పట్ల నిబద్ధత విధే యత కలిగి ఉండా లని సూచిం చారు. తమ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే అన్ని నేరాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండి నేరాల నియంత్రణ కోసం తమ స్టేషన్ హౌస్ ఆఫీసర్ సూచనల మేరకు పోలీస్ స్టేన్‌లో సిబ్బంది విధులను కేటా యించడంలో సమర్థ వంతంగా వ్యవహ రించాలని కోరారు. ప్రస్తుతం పోలీసు శాఖలో వినియోగించే అన్ని రకాల అప్లికేషన్ల పై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పోలీస్ స్టేన్ పరిధిలోని భౌగోళిక స్వరూపం పై పూర్తి అవగాహన కలిగి ఉండి బీట్, పెట్రోల్ బ్లూ కోల్ట్స్ సిబ్బందిని సమ న్వయం చేస్తూ సమస్యల పరిష్కారానికి అను గుణంగా సిబ్బందికి ఎప్పటి కప్పుడు సూచనలు చేయాలని తెలియజేశారు. ప్రజలతో మమేకమై సిబ్బంది తమ విధులు నిర్వర్తించటం ఎప్పటి కప్పుడు వారికి సూచనలు అందించాలని సెక్షన్ ఇంచార్జీ విధుల కీలకం అని పోలీస్ స్టేషన్‌లో అందరిని సమన్వయ పరుస్తూ ఒక వారిధిల ఉండాలని సూచించారు.

# అలుపెరగని పోరాట యోధుడు టీడీపీ పెద్దపల్లి పార్లమెంటు అధ్యక్షుడు బి.సంజయ్ కుమార్

మందమర్రి, ప్రభాతవార్త



సామాన్య ప్రజలకు ఏ కష్టం వచ్చినా నేనూన్నను అంటూ ముందుండే ఒకే ఒక నాయకుడు తెలుగుదేశం పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షుడు బి.సంజయ్ కుమార్, సింగరేణి ముద్దుబిడ్డ ఉన్నత విద్యను అభ్యసించి విద్యావేత్త ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు నడుస్తున్న యువ కిశోరం చెన్నూర్ నియోజకవర్గంలో ఉన్న ఏ ఊరిలోనైనా వాడలోనైనా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సంజయ్ కుమార్ అంటే తెలియని వారు ఉండరు. నియోజకవర్గం మొత్తం పల్లెలు పట్టణాలు అని తేడా లెకుండా తన సేవా కార్యక్రమాలతోటి ప్రజల మనసులు దోచుకున్న ఒకే ఒక నాయకుడు సంజయ్ కుమార్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలైనా, విద్యార్థులు కానిస్టేబుల్ ప్రిపేరైనప్పుడు కానీ సమస్య ఏదైనా కానీ ముందుండే ఒకే ఒక నాయకుడు సంజయ్ కుమార్ పండగ ఏదైనా ఏ మతమైనా పేదలకు తన వంతు సహాయమందిస్తూ పేద ప్రజలకు గుండెల్లో గూడు కట్టుకున్న నాయకుడు మందమర్రిలో రైలు ఆపాలని నిరాహార దీక్ష చేసిన సింగరేణిలో జరుగుతున్న అవినీతి కూకటివేలతో తొలగించాలని పట్టుదలతో పోరాడుతున్న సింగరేణి ముద్దుబిడ్డ, అధికార పార్టీ చేస్తున్న అన్యాయ అక్రమాలను ప్రజలకు తెలియజేస్తూ ప్రభుత్వంతో పోరాడుతున్న నాయకుడు.

## వార్త పత్రికలో ప్రచురించిన కథనానికి

# అధికారుల స్పందన

కన్నెపల్లి, ప్రభాతవార్త



గత గురువారం కన్నేపల్లి మండలం నాయకంపేట్ గ్రామ పంచాయతీ కుర్మా గూడెం గ్రామంలో ప్రభుత్వ పాఠశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు గురికావడంతో కూలిపోయే పై కప్పు-రాలిపోయే గోడ పై పెచ్చులు అనే శీర్షికతో వార్త తెలుగు దినపత్రిక మండల ప్రతినిధి ప్రచురించగా దానిపై స్పందించిన జిల్లా విదానయశాఖ అధికారులు ఈ రోజు అనగా బుధవారం నాడు కుర్మాగూడెం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి పాఠశాల భవనాన్ని సందర్శించి శిథిలావస్థకు చేరిన భవనాన్ని మరమ్మత్తుల కోసం కొలతలు, తీసుకొని అంచనా వ్యయం వేసి తగుచర్యలు తీసుకుంటాము అని నివేదిక తయారు చేయడం జరిగినది. దీనిపై పాఠశాల ప్రదానోపాధ్యాయుడు చిన్నయ్య, ఉపాద్యాయులు శ్రీనివాస్, గ్రామ ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు వార్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సివిల్ వర్క్ అధికారి ఈ శ్రీనివాస్, ఏఈ వినయ్ అధికారులతో పాటు మండల విద్యశాఖ అధికారులు మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త

## ఈ నెల 18న ఆయుర్వేద వైద్య శిబిరం

నస్పూర్, ప్రభాతవార్త

ఈ నెల 18న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నస్పూర్ పట్టణంలోని మనోరంజన్ సముదాయంలో డాక్టర్ విశ్వనాథ మహర్షి ఆధ్వర్యంలో ఆయుర్వేద వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని శ్రీరాంపూర్ ఏరియా డీజీయం9పర్స నల్) పి.అరవింద రావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీర్ఘకాలిక వ్యాధులు బీపీ, షుటర్, కీళ్ల నొప్పులు, నడుము నొప్పులకు పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరని కోరారు.

## ఇండియా క్యాంపస్ ఫర్ క్రైస్ట్ వారి ఆధ్వరంలో ఉచిత వైద్య శిబిరం

లక్షెట్టిపేట, ప్రభాతవార్త



లక్షెట్టిపేట మున్సిపాలిటీ పిరధిలోని గోదావరి రోడ్ న్యూ ప్లాట్స్‌లోని ఒలీవ ప్రార్థన మందిరం వద్ద ఇండియా క్యాంపస్ క్రూసడ్ ఫర్ క్రైస్ట్ వారి సహాకరంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరానికి దాదాపుగా 450మంది ప్రజలు హాజరై వివిధ రకాల రోగాలకు నంబంధించిన వైద్యం చేయించుకొని మందులు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక చర్చ్ పాస్టర్ జిల్లపెల్లి ప్రభుదాస్, లక్షెట్టిపేట మున్సిపాలిటీ చైర్‌పర్సన్ నల్మాస్ కాంతయ్య, వైస్‌చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ టీసీసీఐ ఇంచార్జ్ ఆరోన్, మంచిర్యాల ఫీల్డ్ కో ఆర్డినేటర్ పాస్టర్ రజని కుమార్, ఫాదర్ రవిజోసఫ్, మెడికల్ క్యాంప్ ఇంచారీకజ జయరాజ్, లెకల్ ఫాస్టర్స్, ఒలీన ప్రార్థన మందిరం సంఘ సభ్యులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు

**-100 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త



మంచిర్యాల జోన్ దండేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని లింగాపూర్ గ్రామ ప్రాంతాలలో అక్రమంగా గుడుంబా తయారు చేస్తున్నారనే సమాచారంతో రామగుండం పోలీస్ కీమషనర్ రెమా రాజేశ్వరి ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లారెడ్డి, ఇన్స్‌పెక్టర్‌లు అశోక్, సుధాకర్‌ల ఆధ్వరనయంలో టాస్క్ ఫోర్స్ టీమ్స్ గుడుంబా స్థావరాల పై దాడులు చేసి గుడుంబా తయారీకి ఉపయోగించే 100 లీటర్స్ బెల్లం పానకం గుర్తించి ధ్వంసం చేయడం జరిగింది. రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఎవరు కూడా ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి అక్రమంగా గుడుంబా తయారు చేసినా, అమ్మినా, నాటు సారా తయారీకి ఉపమోగించే ముడి పదార్థాలైన బెల్లం, పట్టిక, రవాణా చేసిన నిలువ చేసిన అటువంటి వ్యక్తుల పై కేసులు నమోదు చేసి చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

# బీసీలకు 10 లక్షల బీసి బంధు ఇవ్వాలి

**... బీసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రూప్నార్ రమేష్**

*వాంకిడి, ప్రభాతవార్త :*

బీసీలందరికి 10 లక్షల బీసి సంక్షేమ బంధ ప్రకటించాలని బీసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం వాంకిడి మండలం ఇంధాని గ్రామంలో బీస సంక్షేమ సంఘం నాయకులతోక లిసి పర్యటించారు. అనంతరం గ్రామస్థులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసిలలో చాలా వెనుకబడిన వారు నిరుద్యోగులు ఉన్నారని, వారిని ప్రభుత్వం గురించి వారికి 10 లక్షల బీసి బంధు ప్రకటించాలని అన్నారు. బీసిల సమస్యలన్నీ పరిష్కారం కావాలంటే ఖచ్చితంగా బహుజనులకి రాజ్యాధికారి రావాలని, ఆ దిశగా మనం ఇప్పటి నుండే అడుగులు వేయాలని అన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసిలు కలిసి రాజ్యాధికారం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. మహాత్మా జ్యోతిరావు పూలే అంబేకర్ల ఆలోచనా విధానంతో ముందుకు వెళ్లాలని, ప్రతీ ఒక్కరూ ఈ ఉద్యమంలో భాగస్వామ్యం కావాలన్నారు. అనంతరం ఇంధాని గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను సందర్శించారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి పాఠశాలకి ప్రహారిగోడ లేనందున పశువులు తిరుగుతున్నాయని అధికారులు పాఠశాలపై దృష్టిసారించి ప్రహారి నిర్మాణానికి కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసి సంక్షేమ సంఘం నాయకులు, గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.



# ఆల్ ఇండియా ఐడల్ టీచర్ అసోసియేషన్ తరపున పాఠశాలల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణి

*సిర్పూర్ (టి), ప్రభాతవార్త :*

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని ప్రభుత్వం బాలికల ప్రాథమికోన్నత పాఠశాల ఉర్దూ మీడియం మరియు ఎంపీపీఎస్ తెలుగు మీడియం పాఠశాలలో బుధవారం రోజున ఏఐఐటీఏ(ఆల్ ఇండియా ఐడల్ టీచర్ అసోసియేషన్) తరపున విద్యార్థిని, విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, నోట్‌బుక్స్, పెన్నులు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ , మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఖిజర్ హుస్సేన్, పాఠశాల ఎస్ఎంఎస్ చైర్మన్ ఇఫ్బాత్ హుస్సేన్, ప్రధానోపాధ్యాయులు బషిరోద్దీన్, ఎంపిపిఎస్ తెలుగు మీడియం ప్రదానోపాధ్యాయులురాలు రోజా రాణి, ఏఐఐటీఏ సిర్పూర్ యూనిట్ అధ్యక్షులు అజీజ్ ఖాన్, ఉపాధ్యాయులు భారిక్ రావు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# నేటి జిల్లా సర్వసభ్య సమావేశం వాయిదా

*ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :*

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా సర్వభ్య సమావేశంను వాయిదా వేస్తున్నట్లు జడ్పి సీఈఓ రత్నమాల బుధవారం ఒక క్రపకటనలో తెలిపారు. ఈనెల 17న జిల్లా కేంద్రంలోని వడ్డేపల్లి గార్డెన్స్‌లో ఉదయం 11 గంటలకు నిర్వహించాల్సి న జడ్పి సమావేశంను అనివార్య కారణాలతో వాయిదా వేస్తున్నట్లు పేర్కొన్నారు. తదుపరి తేదిని త్వరలోనే ప్రకటిస్తామని, ఈ విషయాన్ని జిల్లా గౌరవ సభ్యులు, జిల్లా అధికారులు, గమనించాన్నారు.

# పెండింగ్ వేతనాలు చెల్లించాలని రాస్తారోకో

*కెరమెరి, ప్రభాతవార్త :*

మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికుల ఐదు నెలల పెండింగ్ జీతాలు



ఇవ్వాలని ధనోరా ప్లాంట్ వద్ద కార్మికుల రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి లోకేష్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ 5 నెలల పెండింగ్ జీతాలు ఇవ్వాలని, జీఓ 11,60లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుర్గం, లింగయ్య, శ్రీకాంత్, విఠల్, భీమరాజ్, బుడ్డయ్య, అంకుష్, శంకర్‌లు పాల్గొన్నారు.

# అధికారమే లక్ష్యంగా రాష్ట ప్రభుత్వ వైపల్యాలు ఎండగట్టాలి

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

రాష్ట్రంలో వచ్చే ఎన్నికలలో అధికారమే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రభుత్వ వైపల్యాలు ఎండగడుతూ గ్రామస్థాయిలో కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతీ ఇంటీకి వివరించాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధులు లగిశెట్టి శ్రీనివాస్, చక్రధర్‌రెడ్డిలు పిలుపువిచ్చారు. మండల బీజేపీ అధ్యక్షలు గంట అశోక్ ఆధ్వర్యంలో బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలో టిఫీన్ బయోటిక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమపథకాలు ప్రతీ ఇంటీకి చేరేవిధంగా బూత్ కమిటీలను పటిష్టంచేసి రానున్న ఎన్నికలలో ప్రభుత్వం ఏర్పాటు దిశగా ప్రతీ ఒక్కరు పనిచేయాలని కారారు. అధికారమే లక్ష్యంగా అహర్నిశలు కృషి చేయాలన్నారు.

# ఆధైర్య పడొద్దు పార్టీ అండగా ఉండి ఆదుకుంటుంది

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

ఆధైర్య పడొద్దు పార్టీ అండగా ఉండి ఆదుకుంటుందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కామినేని చక్రధర్‌రెడ్డి అన్నారు. గంభీరావుపేట మండల బీజేపీ నాయకుడు చిటుకుల లక్ష్మణ్ ఇటీవల ఆకస్మికంగా మృతిచెందగా వారి కుటుంబాన్ని బుధవారం పరామర్శించి కుటుంభికులకు మనోధైర్యం కల్పిస్తూ ఆర్థిక సహయాన్ని అందచేశారు. రాష్ట్రంలోని బీజేపీ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన పార్టీ వారికి అండగా ఉండి చేయూత నిస్తుందని అన్నారు. ఆయన వెంట మండల శాఖ బీజేపీ అధ్యక్షుడు గంట అశోక్, అసెంబ్లీ కన్వీనర్ మల్లారెడ్డి, ముస్తాబాద్ మండల శాఖ అధ్యక్షులు కార్తీక్‌రెడ్డి, చికోడు సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, నాయకులు సంతోష్‌రెడ్డి, పత్తి స్వామిరాజ్, వార్డు సభ్యులు రాజిరెడ్డి, మేకార్తి శ్రీనివాస్, పర్శాగౌడ్, విగ్నేష్‌గౌడ్, శ్రీనివాస్, బాలరాజు, రమేష్, దేవరాజులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ముధోల్ తహసిల్దార్‌కు సన్మానం

*ముధోల్, ప్రభాతవార్త :*

ముధోల్ మండల నూతన తహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన తహసిల్దార్ మొహమ్మద్ అథిక్ ఉద్దీన్‌ను ముధోల్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సంఘం సభ్యులు బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తహసిల్దార్‌ను శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముధోల్ ప్రింట్ అండ్ మీడియా సంఘం అధ్యక్షుడు చాత రాజు దుర్గాప్రసాద్, గౌరవ అధ్యక్షులు మురళీగౌడ్, సభ్యులు సుభాష్ జారికోటే తిరుపతి గౌడ్, బషీర్ విజయ్, పవన్, నాగేష్, రాహుల్, నాగేష్, నాగేష్ పాంచాల్ తదితరులు పాల్గొన్నారు.






# ఐకమత్యంగా ఉంటేనే రాజకీయంగా ఎదుగుతాం

**-- మన హక్కులు సాధించుకోవాలంటే చట్టసభలోకి వెళ్ళాలి**

**-- కొలిపాక శ్రీనివాస్**

*ఓదెల, ప్రభాత వార్త:*

ఐకమత్యంగా ఉంటేనే రాజకీయంగా ఎదుగుతామని పెద్దపల్లి 18వ కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్ తెలిపారు. ఓదెల మండల కేంద్రంలోని మారుతి ఫంక్షన్ హాల్ లో ముదిరాజ్ మండల సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన కొలిపాక నర్సయ్య వారి కుమారులు పెద్దపల్లి 18 వ వార్డు కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్, సంపత్, చిరంజీవి, జిల్లా డైరెక్టర్లు పాల్గొన్నారు. వారి ఆధ్వర్యంలో పోత్కపల్లి నుండి భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి ఓదెల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం మారుతి ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముదిరాజ్ సంఘం నాయకులు వారికి స్వాగతం పలికి గజమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ముదిరాజ్ సంఘ జిల్లా చైర్మన్ మాట్లాడుతూ... ముదిరాజ్ సంఘాలను సమాయత్తం చేయడం కోసం సాయ శక్తులకు కృషి చేస్తానని, ముదిరాజుల అభివృద్ధి కోసం తోడ్పడతామని తప్పకుండా ఎవరికి ఎలాంటి ఇబ్బంది ఎదురైనా మా దృష్టికి తీసుకురావాలని, వారికి వెన్నంటి ఉండి ముదిరాజ్ సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. తెలంగాణ ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉద్యమకారుడు యువ నాయకుడు పెద్దపల్లి 18వ కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ.... రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉంటుందని, దీని ప్రకారం అసెంబ్లీలో కనీసం 40 సీట్లు అన్న మనవాళ్ళు ఉండాలని అందుకోసమే ముదిరాజులంతా ఏకతాటిపై వచ్చి మన ముదిరాజ్ కుల అభివృద్ధి తోడ్పడుతూ రాజకీయంగా ఎదగాలని అన్నారు. అదే విధంగా మొట్టమొదటిసారిగా పెద్దపల్లి నియోజకవర్గంలో ముదిరాజులం అందరం ఏకతాటిపై వస్తే ఎమ్మెల్యే సీటు మనదేనని అన్నారు. అదే విధంగా ముదిరాజు సోదరులకు ప్రతి గ్రామంలో మెజార్టీ కుటుంబాలు మనవేనని, వార్డు మెంబర్ కానుంచి మొదలుకొని జడ్‌పిటిసి వరకు మన అభ్యర్థులనే గెలపించుకునే ప్రయత్నం చేయాలని అదే విధంగా రాజకీయంగా మనల్ని అణగదొక్కెయాలని కొన్ని శక్తులు చూస్తున్నాయని మనం వార్డు మెంబర్ కు పోటి చేస్తే దానికి అపోజిషన్ గా మన ముదిరాజ్ ని తయారు చేసి మన మీద పోటి చేపిస్తారని, ముదిరాజులు దాన్ని ఎప్పుడూ నమ్మకూడదని, ఎందుకంటే దాని వెనుక అంతర్యం ఏమిటంటే మనకు మనకే ఫోటో పెట్టి వాళ్ళు నిలబెట్టిన అభ్యర్ధిని గెలిపించుకోవడం కోసం మనకు ఆలాంటి పరిస్థితులు తీసుకొస్తున్నారు. ముదిరాజ్ సోదరులు దీనిని గమనించి మన సోదరులు పోటి చేసిన కాడ మనవాళ్ళే ఓటుకి దిగేలా చేసి మనవేలు తోటే మన కన్నును పోడుస్తున్నారు. ఇది గమనించి అందరూ సంఘటితంగా ఉంటే అన్ని పదవులు మనకే దక్కుతాయని అన్నారు. దీన్ని గమనించాలన్న మనం చట్టసభల్లో ఉంటేనే మన హక్కులను సాధించుకోవచ్చని అదే విధంగా మనంపోటి చేసిన కాడ వేరే కులాల మద్ధతు తీసుకుని మన వారిని గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డైరెక్టర్లు రాయిళ్ళ రాజేశంతో పాటు ఇతర జిల్లా డైరెక్టర్, మండల సంఘం నాయకులు సేనవేని మొండయ్య, చొప్పరి రాజయ్య, కొలనూర్ తిరుపతి, ఓదెల గ్రామశాఖ అధ్యక్షుడు తుడి రాజయ్య, మంద కుమారస్వామి, నాంసానిపల్లి ఉప సర్పంచ్ ఇరవేణి రమేష్, ఇరవేషి శంకర్, ఇరవేణి సదానందం, కొమురయ్య, తుడి సమ్మయ్య, పెండం రాములు, మంద కొమురయ్య, పిట్టల రవి, పెండెం లక్ష్మణ్, మంద కృష్ణమూర్తి, వివిధ గ్రామాల సంఘం అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, సంఘం నాయకులు పాల్గొన్నారు.



# ఆదిలాబాద్‌లో బీజేపీ జెండా ఎగుర వేయాలి

**-బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల శంకర్**



**బేల, ప్రభాతవార్త:**
ఆదిలాబాద్‌లో గడిల కోటలను బద్దలు కొట్టి బీజేపీ జెండా ఎగుర వేసి ఆదిలాబాద్‌ని అభివృద్ధి పథంలో నడుపుదామని బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల శంకర్ అన్నారు. మండలంలోని రెనిగూడ గ్రామంలోని భారీగా నాయకులు పాయల్ శంకర్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. ఈసందర్భంగా పాయల్ శంకర్ మాట్లాడుతూ చేరిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. 2023లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు లోక ప్రవీణ్‌రెడ్డి, దినేష్ మటోలియా, దత్త నిక్కం, విజయ్, ముకుంద్ పాల్గొన్నారు.

# ఏజెన్సీల ట్రావెల్స్‌పై ఏకకాలంలో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

**విదేశాల్లో ఉద్యోగాల కోసం వెళ్లేవారు**
**నకిలి ఏజెన్సీల ఆశ్రయించి మోసపోవద్దు**
**ప్రభుత్వ అనుమతి ఉన్న ఏజెన్సీల ద్వారానే సంప్రదించండి**
**నకిలీ వీసాలు ఇచ్చి విదేశాల్లో ఉద్యోగాల కోసం వెళ్లే వారిని**
**మోసం చేస్తే పిడి యాక్ట్ నమోదు చేస్తాం**
**జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్**



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**
జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా వ్యాప్తంగా 15 ట్రావెల్స్, 36 ఏజెన్సీలపై ఏకకాలంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా వివిధ ట్రావెల్స్ ఏజెన్సీలో ఉన్న 101 పాస్‌పోర్టులను సీజ్ చేయడం జరిగింది. 300 డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. విదేశాల్లో నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేసే ఏజెన్సీలు, ట్రావెల్స్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు సంబంధిత ట్రావెల్స్, ఏజెన్సీలను సీజ్ చేయడంతో పాటు సంబంధిత వ్యక్తులపై పిడి యాక్టు నమోదు చేస్తామని జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ తెలిపారు. విదేశాల్లో ఉద్యోగాల కోసం వెళ్లేవారు నకిలి ఏజెంట్లను ఆశ్రయించి మోసపోవద్దని, నకిలి ఏజెంట్లను ఆశ్రయించి మోసపోవద్దని, నకిలి ఏజెంట్లు ఉద్యోగాలు ఇప్పిస్తామని ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు, లేకుండా మోసాలకు పాల్పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వ గుర్తింపు వున్న ఏజెంట్లను మాత్రమే ఆశ్రయించాలని సూచించారు. నిరుద్యోగ యువతి, యువకులు విదేశాల్లో ఉద్యోగ అవకాశం కోసం ప్రయత్నించే ముందు సంబంధిత ఏజెంట్లకు అనుమతి ఉందా లేదా అని తెలుసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. జగిత్యాల జిల్లా నుండి ఉపాధి నిమిత్తమై ఇతర దేశాలకు వెళ్లే నిరుద్యోగులకు పోలీస్ శాఖ వారు పలు సూచనలు జారీ చేశారు. గల్ఫ్ వెళ్లేవారు లైసెన్స్ కలిగి ఉండాలి. ఏజెన్సీల ద్వారా మాత్రమే ఆశ్రయించి వీసా పొందాలి. లైసెన్స్ ఏజెన్సీల ద్వారా మాత్రమే వీసాను పొందాలి. విదేశీ కంపెనీలు అభ్యర్థులకు ఇచ్చిన వీసా/ఆఫర్ లేటర్ నందు ఉద్యోగ లక్షణములు, జీత భత్యములు మొదలగు విషయాలు పొందుపరచబడి ఉండును. అభ్యర్థులు వాటిని జాగ్రత్తగా చదువుకోవాలి. ఎక్కువ మొత్తంలో డబ్బులు ఎజెన్సీకి ఇవ్వకూడదు. పాస్‌పోర్డును అన్ అథరైజ్డ్ పర్సన్‌కు ఇవ్వకూడదు. ఎవరైనా మోసపోతే ఏజెన్సీలచే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి పోలీస్ వారి సహాయం పొందవచ్చును. అలాగే ప్రభుత్వ ఆమోదిత పొందిన ఏజెన్సీస్‌వారికి జిల్లాపోలీస్ శాఖ పలు సూచనలు చేసింది. నిబంధనలను అతిక్రమించి అభ్యర్థులను మోసం చేసే ఎజెన్సీల లైసెన్స్ రద్దు చేయడంతో పాటు వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుంది.

# ఐఆర్ ప్రకటించి పే రివిజన్ కమిటీ నియమించాలి

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**
ఉద్యోగులు వేతన సవరణ కమీషన్ మరియు తాత్కాలిక బృతి త్వరలో ఇవ్వనున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి శాసనసభలో ప్రకటించడాన్ని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ స్వాగతిస్తున్నట్లు, ఆలస్యం చేయకుండా త్వరిగతిన ఐఆర్ ప్రకటించి, వెంటనే పే రివిజన్ కమిటీ నియమించాలని టీఆర్‌టీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కటకం రమేష్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం గంభీరావుపేట మండలంలో నిర్వహించిన సభ్యత్వ నమోదులో భాగంగా ఉపాధ్యాయులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీ, పదోన్నతులు దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్నాయని న్యాయస్థానం ద్వారా ఉపాధ్యాయుల బదిలీ పదోన్నతులు పూర్తిచేయాలన్నారు. బదిలీ పదోన్నతి ఖాళీలలో 317 జీవో ద్వారా స్థానికతగా నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పాత పెన్షన్ పునరుద్ధరించి, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులు అమలుపరుస్తూ తక్షణం వారికి పాత పెన్షన్ ఉత్తర్వులు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర కృష్ణప్రసాద్‌గౌడ్, మండల శాఖ అధ్యక్షులు ముత్తయ్యగారి నాగరాజు, ప్రధాన కార్యదర్శి చిట్టెంపల్లి బాలకిషన్, జిల్లా కౌన్సిలర్ గంద్యాడపు శ్రీనివాస్‌లతో పాటు టీఆర్టీఎఫ్ నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

**నెక్కొండ, ఆగస్టు 16, ప్రభాతవార్త**
టేకులతండా గ్రామపంచాయతీకి చెందిన తేజావత్ జామ్లా అనారోగ్యంతో మరణించాడు. ఇట్టి విషయం తెలుసుకున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మరియు మండల పార్టీ నాయకులు వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన టీపీసీపీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, జిల్లా ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల కాంగ్రెస్, నాయకులు కుసుమ చెన్నకేశవులు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రావుల మైపాల్‌రెడ్డి, తండా నాయకులు మాజీ ఎంపిటిసి, బానోతు రామ్‌దన్, నాయక్, మాలోతు శ్రీనివాస్, మండల యువ నాయకులు జాటోతు అనిత నాయక్, తేజావత్ వస్త్రం, తేజావత్ వంశీ, తేజావత్ జీవుల తేజావత్ బద్రు తదితరులు పాల్గొన్నారు.

**ఆదిలాబాద్ వార్త**

## అర్హులైన వారందరికీ ఆర్థిక సాయం అందించాలి



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
రాథోడ్ బాపురావు ఆదేశానుసారంగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బీసీ కులవృత్తులకు ఆర్థిక సాయం అర్హులైన అందరికీ అందించాలని తలమడుగు మండల ఎంపీడీఓ రమాకాంత్ తలమడుగు బీఆర్ఎస్ శాఖ తరపున వినతి పత్రం అందజేశారు. తలమడుగు మండలంలోని 28 గ్రామ పంచాయతీలోని బీసీ కులవృత్తుల వారి లిస్ట్ రెండో విడత భాగంగా అర్హులైన లబ్ధిదారుల వివరాలను బీసీ కార్పొరేషన్ ఈడీకి అందించాలని ఎంపీడీఓను కోరారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ తోట వెంకటేష్, రైతుబంధు మండల అధ్యక్షుడు జీవన్‌రెడ్డి, జిల్లా నాయకులు కాంటిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, దేవాపూర్ సర్పంచ్ అబ్దుల్లా, లచ్చంపూర్ సర్పంచన రాజేశ్వర్, దూస సంతోష్ శాస్త్రి పాల్గొన్నారు.

## ఎస్ఐను సన్మానించిన ప్రధాన్ సమాజ్ నాయకులు



**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:**
ప్రజల పట్ల ఫ్రెండ్లీ పోలీస్ అనే పదానికి న్యాయం చేస్తూ విధి నిర్వహణలో అన్ని వర్గాలతో స్నేహభావంగా ఉంటూ వీధులు నిర్వహిస్తున్న ఇంద్రవెల్లి ఎస్ఐ డి సునీల్‌కు ఉత్తమ పురస్కార అవార్డు రావడం చాలా గర్వకారణమని ప్రధాన్ సమాజ్ మండల అధ్యక్షులు గెడం భారత్ అన్నారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ప్రధాన్ సంఘం నాయకులు కలిసి ఎస్ఐకి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. స్నేహభావంగా పలకరిస్తూ మండల కేంద్రంలో మంచి పేరు సంపాదించుకున్న ఎస్సై డి సునీల్‌కు ఉత్తమ పురస్కార అవార్డు రావడం మండలానికి గర్వించేదగ్గ విషయమనాన్నరు. ఇంకా మరెనో అవార్డులు పొందుతూ ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రధాన్ సమాజ్ తరుపున మనస్ఫూర్తిగా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ ప్రెసిడెంట్ గెడం ఉమేశ్, ఉట్నూర్ డివిజన్ సంస్కృతి కార్యదర్శి గెడం మహేశ్, కనక రజనీకాంత్, సోయం మురహరి, మెస్రం శేఖర్, మెస్రం సాయిరాం, గెడం ప్రవీణ్, ప్రసాద్ రమేశ్ పాల్గొన్నారు.

## ఆదిలాబాద్‌కు నేషనల్ హైవే అందించిన ఘనత అటల్ బిహారీ వాజ్‌పేయిది

**-బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల శంకర్**



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
స్వర్గీయ అటల్ బిహార్ వాజపేయి వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ ఆదిలాబాద్ జిల్లా బీజేపీ కార్యాలయంలో ఆదిలాబాద్ బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్ ఘనంగా నివాళు లర్పించారు. ఈసందర్భంగా పాయల్ శంకర్ మాట్లాడారు. మాజీ భారత ప్రధాని భారతీయ జనతా పార్టీని ఎందరో మంది నాయకులను గాడిన పెట్టిన నాయకుడు దేశానికి వన్నె తెచ్చిన నాయకుడు అటల్ బిహార్ వాజపేయ్ అన్నారు. ఈకార్యక్రమంలో ఆదిలాబాద్ బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి ప్రవీణ్‌రెడ్డి, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలి

**♦మంత్రి సత్యవతి రాథోడ్‌కు వినతి పత్రం ♦సమ్మెకు మద్ధతు తెలిపిన కాంగ్రేస్ నాయకులు ♦ఏఐటియుసి జిల్లా ప్రధానకార్యదర్శి జంపాల రవీందర్**




**ములుగు, ఆగస్టు 16, ప్రభాతవార్త :**
సెకండ్ ఏఎన్ఎంల అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ సెంటర్‌లో ఏఎన్ఎంలు చేపట్టిన నిరవధిక సమ్మె మొదటి రోజును ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా సేవలందిస్తున్న సెకండ్ ఏఎన్ఎంలను పరీక్షతో సంబంధం లేకుండా రెగ్యులరైజ్ చేయాలని అన్నారు. ఈ విషయంపై గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌కు వినతి పత్రం అందజేశారు. కరోనా సమయంలో సైతం ప్రాణాలకు తెగించి సేవలందించినట్లు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన పేర్కొన్నారు. నిరసనకు కాంగ్రేస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, కాంగ్రేస్ పార్టీ ములుగు పట్టణ అధ్యక్షులు చింతనిప్పుల బిక్షపతి, యూత్ కాంగ్రేస్ జిల్లా అధ్యక్షులు వంగ రవియాదవ్, మండల అధ్యక్షులు అహ్మద్ పాషాలు సంఘీభావం తెలిపారు. ఈ సమ్మెలో ములుగు జిల్లాలోని 13 పిహెచ్‌సి లకు సంబంధించిన ఏఎన్ఎంలు 70 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు పాయం సరోజన, కోడి సుజాత, సిలువేరు వజ్ర, సూర్యకాంతం, సులోచన, ఆదిలక్ష్మి, రజిత, సుజాత, వెంకటమ్మ, నాగమణి, శకుంతల, సరిత, లలిత, స్వర్ణలత, సుశీల, శోభ, రాజ్యలక్ష్మి, సుమలత, శారద, లలితాకుమారి, ఛాయాదేవి, రాజేశ్వరి, లక్ష్మి, వెంకటరమణ, వీరలక్ష్మి, సరిత, తిరుమల, రమాదేవి, నాగ శిరీష, సోమలక్ష్మి, సీతారామమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ ద్వారా ఆర్థిక సాయం అందజేత



**ఏటూర్‌నాగారం, ఆగస్టు 16, ప్రభావార్త:**
ఇటీవల భారీ వర్షాలకు, వరదలకు నష్టపోయిన వరంగల్ జిల్లా, ఖానాపూర్ మండలం, మంగళవారి పేట గ్రామానికి చెందిన ఏజెన్సీ గిరిజనులకు స్థానిక ఐటీడీఏ ద్వారా బాధితులకు ఆర్థిక సహాయం మరియు నిత్యవసర సరుకులను బుధవారం పీవో అంకిత్ అందజేశారు. ఈ సందర్భంగా పీవో బాధిత కటుంబాలకు ఒకొక్క కుటుంబానికి తక్షణ సాయం కింద రూ. 10,000 చెక్కు చొప్పున 16 కుటుంబాలకు అందజేశారు. అలాగే ఒకొక్క కుటుంబానికి నిత్యవసర సరుకుల కిట్లు 25 కేజీల రైస్ బ్యాగ్, 5 కేజీల కంది పప్పు, 3 లీటర్ల పల్లి నూనె, 3 కేజీల పంచదార, చింత పండు, ఉల్లిపాయలు, పసుపు, బిస్కెట్లు, తదితర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా బాధిత గిరిజనులు మాట్లాడుతూ ఐటీడీఏ ద్వారా మాకు ఈ ఆర్థిక సహాయం అందినందుకు హర్షం వ్యక్తం చేసినందుకు సంస్థకు, పీవో అంకిత్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో వసంతరావు, ఎస్‌వో రాజ్ కుమార్, మండల పరిషత్ అధ్యక్షులు ప్రకాష్ రావు, గొంది నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తీజ్ పండుగకు మంత్రి,ఎంపీ, కలెక్టర్‌కు ఆహ్వానం



**ములుగు, ఆగస్టు 16, ప్రభాతవార్త :**
ములుగు పట్టణ కేంద్రంలో తీజ్ పండుగ చివరి రోజు ఈ నెల 17న జరిగే కార్యక్రమానికి తీజ్ పండుగ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మంత్రి సత్యవతి రాథోడ్‌ను, ఎంపీ మాలోతు కవితను, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిని, పీఓ ఐటిడీఏ అంకిత్‌ను, ఎస్పీ గౌస్ ఆలం, ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్‌లతో పాటు పలువురిని కలిసి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, నాయకులు పోరిక సర్వన్ కుమార్, కుమార్ పాడియా తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ చైర్మన్‌ను కలిసిన సీఈఓ



**ములుగు, ఆగస్టు 16, ప్రభాతవార్త :**
ముఖ్యమంత్రి కేసిఆర్ చేతుల మీదుగా ఉత్తమ అధికారిణి అవార్డు పొంది, ప్రశంసా పత్రం అందుకున్న ములుగు జడ్పీ సీఈఓ ప్రసూనా రాణి ములుగు జడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతిని బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ సీఈఓను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ ములుగు జిల్లాకు సేవలందించడం ద్వారా ఉత్తమ అధికారిగా గుర్తింపు రావడం జిల్లా ప్రజలకు గర్వకారణమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ, వెంకటాపూర్ జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## జేఏసి సమావేశాన్ని విజయవంతం చేయండి



**వెంకటాపురం(నూగూరు), ఆగస్టు16,ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని స్ధానిక అర్అండ్‌బి అతిధి నివాసం అవరణలో మాదిగ జేఏసి ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిధిగా అసెంబ్లీ ఇంచార్జీ యాసం రమేష్ హాజరైయ్యారు ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ఉమ్మడి రిజర్వేషన్ అమలు వలన తీవ్రంగా నష్టపోయిన మాదిగలు అని రిజర్వేషన్‌ను జనాభ ప్రాతిపధికన ఎవరి వాట వారికి దక్కాలని మాదిగలకు 12శాతం రిజర్వేషన్ కోసం పోరాటం చేస్తున్నాం అని కేంద్రప్రభుత్వం రిజర్వేషన్ వర్గీకరణను రాష్ట్రాలకి అప్పగించాలని అయన డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు అంజి, ఉపాధ్యక్షులుపాల్గోన్నారు.

## జడ్పీ సీఈఓను సన్మానించిన పీఆర్టీయుటిఎస్



**ములుగు, ఆగస్టు 16, ప్రభాతవార్త :**
ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చేసిన సేవను గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ చేతుల మీదుగా అవార్డు తీసుకున్న ములుగు జడ్పీ సీఈఓ ప్రసూన రాణిని ములుగు జిల్లా పీఆర్టీయు టిఎస్ జిల్లా అధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి వేం యాకూబ్ రెడ్డిల ఆధ్వర్యంలో సంఘం నాయకులు జడ్పీ క్యాంపు ఆఫీస్‌లో శాలువాతో సన్మానించారు. ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘం బాధ్యులు నాగేశ్వర్ రావు, ముకుంద రెడ్డి, సంజీవ రెడ్డి, కంచు ప్రబాకర్, కోకిల శ్రీరంగం, అడిచర్ల రాజయ్య, ఎస్. వీరెందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏహెచ్ఎస్ గతంలో పనిచేసిన ఏఎన్ఎంలను తీసుకోవాలి

**గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి మంకిడి క్రిష్ణ**

**ములుగు, ఆగస్టు 16, ప్రభాతవార్త :**
ములుగు మండలంలోని రాయినిగూడెం ఆశ్రమ పాఠశాలలో జూలై 2009 నుండి ఏప్రిల్ 2011 వరకు చాలీచాలని వేతనాలతో (రూ.2000) పనిచేసిన ఏఎన్ఎంలను ఇప్పటి ఏఎన్ఎం పోసుట్లల్లో తీసుకోవాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మంకిడి క్రిష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిజన సంఘం ములుగు మండల ముఖ్య నాయకుల సమావేశం గొంది సాంబయ్య అధ్యక్షతన రాయినిగూడెం గ్రామపంచాయతీ ఆవరణలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంకిడి క్రిష్ణ మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేసి ఏఎన్ఎంలకు ఐటిడిఏ జీతాలు ఇవ్వలేమని ప్రైవేటు ఏజెన్సీ లకు అప్పగించిందని తెలిపారు. గత కొద్ది రోజుల క్రితం గిరిజన సంక్షేమ శాఖ నుండి ఏఎన్ఎం పోస్టులకు ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవడం జరిగిందని, పాతవారికి ఇవ్వాలని ఆయన అన్నారు. ఐటిడిఏ పీఓ స్పందించి గతంలో పనిచేసిన వారికే ఈ పోస్టులు కేటాయించాలని లేనట్లయితే గిరిజన సంఘం ఆధ ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆగబోయిన సాంబయ్య, గొంది సాంబయ్య, పాయం నర్సయ్య, కొప్పుల శ్రీను, గొంది ముత్తరావు, స్వామి తదితరులు పాల్గొన్నారు.



## వరద బాధిత గౌడ్ కుటుంబాలకు నిత్యావసర వస్తువులు పంపిణీ



**ఏటూరునాగారంరూరల్ ప్రభాతవార్త**
కొండాయి, మాల్యాల గౌడ్ వరద బాధితులకు కల్లు గీత కార్మిక సంఘం ములుగుజిల్లా కమిటి ఆధ్వర్యంలో గౌడ్ కుల స్తుల ద్వారా సేకరంచిన విరాళాలతో బియ్యం, నిత్యావసర వస్తువులు 14మంది బాధిత కుటుంబాలకు ఏటూరునాగారం ఎస్ఐ గుర్రం కృష్ణప్రసాద్ గౌడ్ చేతులమీదుగా పంపిణీ చేయడం జరిగింది. వాట్సాప్ గ్రూపులో గౌడన్నల వరద సహాయం అని పెట్టగానే సహాయం చేసిన ప్రతి ఒక్క గౌడ్ బంధువుకు పేరు పేరున జిల్లా కమిటీ తరుపున కృతజ్ఞతలు తెలియజేసున్నామని అన్నారు. గుండెబోయిన రవిగౌడ్, జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు గుండెబోయిన శ్రీహరి గౌడ్, సోషల్ మీడియా ఇంచార్జి పంజాల ఉదయ్ కుమార్ గౌడ్, చిక్క అశోక్, అరెల్లి వెంకన్న గౌడ్, చిక్క నాగయ్య గౌడ్, అరెల్లి రాజేష్ గౌడ్, బొల్లికొండ వీరాస్వామి గౌడ్, తాటి నవీన్ గౌడ్, చంద్రం గౌడ్ పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాలి

**పీఏసీఎస్ చైర్మన్ కాసర్ల కుమారస్వామి**



**వెంకటాపూర్, ఆగస్టు 15, ప్రభాతవార్త :**
బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడి అసువులు బాసిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ కాసర్ల కుమారస్వామి అన్నారు. 77 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని వెంకటాపూర్ మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో మంగళవారం మూడు రంగుల జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్లదొరలు రెండు వందల సంవత్సరాలు పాలించి, ప్రజలను చిత్రహింసలకు గురిచేసి దేశంలోని సంపదను దోచుకున్నారని ఆయన ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ వీరమనేని సీతారామరావు, సీఈఓ శంకర్, డైరెక్టర్లు రాజేందర్, పంబిడి మహేందర్ రావు, అల్లెపు రాజమొగిలి, కొప్పుల అయిలు కోమురు, బోయిని రజిత, ఇటుకల రాధమ్మ, మందల వెంకటరమణా రెడ్డి, కోడూరి రమేష్, బానోతు సంపత్, పోతరవేని రేణుక, సిబ్బంది శ్రీకాంత్, రమేష్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత నిరంతర ప్రక్రియలాగా కొనసాగాలి

నస్పూర్, ప్రభాతవార్త

స్వచ్ఛత నిరంతర ప్రక్రియలా కొనసాగాలని ఆర్కే-5 గని ఇంచార్జా మేనేజర్ శివయ్య అన్నారు. స్వచ్ఛతా పక్వాడా 2023 నిర్వహణలో ఏరియా స్థాయిలో ఆర్కే-5 గనికి గుర్తింపు తీసుకొచ్చిన సందర్భంగా అధికారులు, ఉద్యోగుల సమక్షంలో బుధవారం ఆర్కే-5 గని ఆవరణలో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్కే-5 గని ఇంచార్జీ మేనేజర్ మాట్లాడుతూ ఆజాది అమృత్ మహోత్సవంలో భాగంగా కేంద్రం తలపెట్టిన స్వచ్ఛతా పక్వాడా 2023ను సింగరేణి సంస్థ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిందని అన్నారు. శ్రీరాంపూర్ ఏరియాలో స్వచ్ఛతా



పక్వాడా 2023 నిర్వహణలో ఉత్తమ గనిగా ఆర్కే-5 గని 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో గ్రూప్ ఏజెంట్ ఏవి రెడ్డి, గని మేనేజర్ అబ్దుల్ ఖదీర్‌లు ఏరియా జీయం సంజీవ రెడ్డి చేతుల మీదుగా మొదటి బహుమతి అందు కోవడం హర్షణీయమని అన్నారు. గని పరిసరాల్లో ప్లాస్టిక్ నిషేధం నిర్ణయాన్ని కొనసా గిస్తున్నామని, ఉద్యోగులు ప్రతీ రోజు ఉదయం విధులు ప్రారంబించే ముందు గని పరిసరాల పరిశుభ్రత నిర్వహించి ఏరియా స్థాయిలో గుర్తింపు తెచ్చారని అభినందించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారి రణదీప్ గౌడ్, అసిస్టెంట్ మేనేజర్ రాందాస్, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేలా అధికారులు కృషిచేయాలి

**జాయింట్ సీఈఓ సర్ఫరాజ్ అహ్మద్**

**కుమ్రం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త :**

స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేలా సంబంధిత అధికారులు కృషిచేయాలని జాయింట్ సీఈఓ సర్ఫరాజ్ అహ్మద్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి వీడీలో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లా కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో ఓటరు జాబితా రూపకల్పన, 5కె రన్ కార్యక్రమంపై సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ సీఈఓ మాట్లాడుతూ నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితాలో మార్పులు, సవరణలు తొలగింపుల ప్రక్రియ పగడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల సంవత్సరం అయినందున ఎన్నికల నిర్వహణ కొరకు పూర్తిస్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈనెల 19న ఉదయం 6 గంటలకు ఐఓట్ ఫర్ షూర్ అనే నినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన 5కె రన్ విజయవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవనం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ బొర్కడే హేమత్ సహదేవరావు, జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణు, ఆర్‌డిఓలు సురేష్, రాజేశ్వర్, నోడల్ అధికారి సురేందర్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ జిల్లాలో 18 సంవత్స రాలు నిండిన యువతీ, యువ కులు, ట్రాన్స్ జెండర్లు, దివ్యా ంగుల ఓట్ల నమోదు కొరకు చర్యలు తీసుకుంటున్నామని



తెలిపారు. జిల్లాలో వయసు, అర్హత గల ట్రాన్స్ జెండర్లు, దివ్యాంగులతో పాటు 18 సంవత్సరాలు వయసు నిండిన ప్రతీ ఒక్కరూ తమ ఓటు నమోదు చేసుకునే విధంగా అవగాహన కార్య క్రమాలు చేపట్టడంతో పాటు వివిద ప్రసార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఓటరు జాబితాలో దివ్యాంగ ఓటర్లను గుర్తించి వారి కొరకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, మహిళా సంఘాల సభ్యులు, బూత్ స్థాయి అధికారులు, ఆశ, అంగన్‌వాడీ సిబ్బంది సమన్వయంతో ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించడం జరుగుతుంది, కళాశాలలో వయసు అర్హత కలిగిన ప్రతీ ఒక్కరూ ఓటు నమోదు చేసుకున ఏవిధంగా వివరించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల్లో టామ్ టామ్ ద్వారా, సోషల్ మీడియా ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నామని, పోలింగ్ కేంద్రాలలో వసతులపై ప్రజలకు వివరించే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. స్పష్టమైన ఓటరు జాబితా రూపకల్పనలో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతి నిధులతో సమావేశాలు ఏర్పాటు చేసి సూచనలు, సలహాలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈనెల 19న 5కె కార్యక్రమం నిర్వహణ కొరకు అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# రాస్పల్లి పాఠశాలలో షీటీం సేవలపై అవగాహన

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :




కాగజ్‌నగర్ మండలంలోని రాస్పల్లి పాఠశాలలో బుధవారం షీటీం సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు షీటీం ఏఆర్ ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్పీ కె.సురేష్‌కుమార్, అదనపు ఎస్పి అడ్మిన్ అచ్చేశ్వర్‌రావు ఆదేశాల మేరకు షీటీం అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. షీటీం సేవలపై ప్రతీ ఒక్కరు అవగాహన కల్గి ఉండాలని, మహిళలు, విద్యార్థులు, యువతులు ఎవరైనా హింస, ఈవ్‌టీజింగ్, సైబర్ క్రైమ్‌లకు గురైతే షీటీమ్‌ను సంప్రదించాలని సూచించారు. సైబర్ నేరాఉల, సోషన్ మీడియా వేధింపులు, లింగ సమానత్వం, ఇతర వాటి గురించి విద్యార్థులకు వివరించారు. ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ లేదా సీటీం నెం. 8712670565కు సంప్రదించాలని అన్నారు. ఈ కార్య క్రమంలో షీటీం సభ్యులు సునిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న మద్యం దుకాణాలకు దరఖాస్తులు

ఆసిఫాబాద్, ప్రభాతవార్త :



జిల్లాలో 32 మద్యం షాపులకు గాను టెండర్ ప్రక్రియ కొనసాగుతున్నది. ఈనెల 4వ తేదీ నుండి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కాగా, 16వ తేదీ వరకు మొత్తం 396 దరఖాస్తులు వచ్చినట్లు జిల్లా ఎక్సైజ్ అధికారి జ్యోతి కిరణ్ బుధవారం తెలిపారు. లాటరి పద్ధతిలో షాపులు కేటాయించనున్న నేపథ్యంలో పెద్ద మొత్తంలో దరఖాస్తులు వస్తున్నా యని సీఐ మోసీన్ అలీ తెలిపారు. బుధవారం సాయంత్రం వరకు మద్యం దుకాణాలకు వచ్చిన అప్లికేషన్‌లను పరిశీలిస్తే ఇప్పటి వరకు ఆసిఫా బాద్ డివజిన్‌లో 210, కాగజ్‌నగర్ డివిజన్ పరిధిలో 186 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. అదే విధంగా బుధవారం ఒక్కరోజే 112 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.

# అంబేద్కర్ విదేశీ విద్యకు దరఖాస్తుల ఆహ్వానం

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :

అంబేద్కర్ విదేశీ విద్య కోసం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని విద్యార్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆ శాఖ ఈడీ సజీవన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ, హైదరాబాద్ ఆదేశాల మేరకు కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని ఆసక్తి గల షెడ్యూల్డ్ కులాల విద్యార్థులు 2023-24 విద్యా సంవత్సరంలో విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుక అంబేద్కర్ విదేశీ విద్యానిధి పథకం కింది దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. సెప్టెంబర్ 30 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని దీనికి గాను ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు, ఇతర పూర్తి వివరాలకు సంబంధిత వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

# త్రివర్ణ పతాకాన్ని అవమానించిన వారిపై చర్యలు తీసుకోవాలి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



జిల్లాలో ఓ మండలంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఒక పాఠశాలలో జాతీయ జెండా ఎగర వేయకపోవడం, మరోచోట తల కిందులుగా జెండాను ఎగరేయడం చాలా బాధాకరమని, వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ కొట్టూరి ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థిలో దేశభక్తి జాతీయ భావాలు నేర్పు వారే ఉపాధ్యాయులే ఇలా చేయడం సరైనది కాదన్నారు.

# నిరాల సబ్ సెంటర్‌ను సందర్శించిన డాక్టర్ నయనతా

జైనథ్, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎల్‌సీడీసీ కార్యక్రమాన్ని డాక్టర్ నయనతా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు. ఈనెల 16 నుంచి 31 వరకు 15 రోజులు ప్రతి ఇల్లు తిరుగుతూ అందరిని పరీక్షించి స్పర్శలేని మచ్చలు ఉన్నట్లయితే వారిని లిస్ట్ తయారు చేసి ఇవ్వాలని ఏఎన్‌ఎం, ఆశవర్కర్‌కు సమాచారం అందించారు. ఈకార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నయనతా, గ్రామ సర్పంచ్ దేవన్న, ఎంపీటీసీ సుదర్శన్, సూపర్‌వైజర్ సుశీల, ఏఎన్‌ఎం, ఆశాలు పాల్గొన్నారు. అలాగే మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నయనతా నిరాల సబ్ సెంటర్ సందర్శించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు.

# సాంకేతిక నైపుణ్యంపై ఉపాధ్యాయులకు శిక్షణ లక్షెట్టిపేట మండలం విద్యాధికారి కే.రవీందర్

లక్షెట్టిపేట, ప్రభాతవార్త



లక్షెట్టిపేట మండలంలో కేంద్ర ప్రభుత్వంచే ప్రతాప్ ఫౌండేషన్ ద్వారా ఉపాధ్యాయులకు సాంకేతిక నైపుణ్యమును అభివృద్ధి పరుచుటకు ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సాంకేతిక శిక్షణను అందిస్తున్నట్లు ఎంఈఓ కాసుల రవీందర్ తెలిపారు. బుధవారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో దండేపల్లి, జన్నారం, లక్షెట్టిపేట పాఠశాలలకు చెందిన ఇద్దరు ఉపాధ్యాయుల చొప్పున శిక్షణకు ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. మొత్తం 65 మంది ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వంచే నియమించిబడ్డ రిసోర్స్ పర్సన్ ద్వారా రెండు రోజులు శిక్షణ అందించబడుతుందన్నారు. దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వంచే భవిష్యత్తులో సాంకేతిక పరికరాలను పంపిణీ చేయబడే పాఠశాలలకు వాటిని ఉపయో గించుటకు ఉపాధ్యాయులకు సాంకేతిక నైపుణ్యాలను పెంపొంది ంచుటకు ఇది దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రారంభోత్సవంలో మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు యశోధర పాల్గొన్నారు.